సీ. అనఘ యివ్వని హిడింబాసురుం డనునొక్క
యసుర గలండు నాయగ్రజుండు
భక్షణార్థము మిమ్ముఁ బట్టి తెచ్చుటకు న
న్ననిచిన నిచటికి నరుగుదెంచి
నవయౌవనాంగుఁ గందర్పప్రతీకాశ
లావణ్యాగణ్యవిలాసకలితు
నినుఁ గాంచి మోహించి నిలిచితి నాదుప్రా
ణంబులు నీయధీనములు చేసి

ంపుచు మనోజబాధలఁ గావు నన్ను
నిప్పు డాక్రూరదానవు నేపడంచి
కాననస్థలి నిష్కంటకప్రసిద్ధిఁ
దనరఁ జేయుము నీకు భద్రంబు లొదవు. 141

వ. అని పల్కునెడ. 142

ఉత్సా. అనుజ రాక మసలె ననుచు నసుర గినిసి దాని న
న్మనుజవరుల నొక్కపెట్ట మన్నిగొనఁగఁ జేర న
య్యనిలసుతుఁడు వానిఁ దాఁకి యతులముష్టిహతుల న
సురజుతోడఁ బోరుసల్పె ధైర్యశౌర్యశాలియై. 143

వ. ఇట్లు కొండొకదడవు ఘోరయుద్ధంబుచేసి. 144

ఆ. అంత ముద్గరాభిహతి దధికుంభంబు
పగుల నడఁచులీలఁ బవనపుత్త్రుఁ

ఉ. హవ్యము మోచి తెచ్చి యజ
  రాళికి హాళి సెలంగ నిచ్చుటన్
హవ్యవహాఖ్యచే వెలసి
  తాగమసంతతి పంతతంబు నీ
దివ్యమహత్త్వలీల గను
  తింపఁగ నాహవనీయగార్హప
త్త్యాన్వయదక్షిణానలన
  మాఖ్యఁ జెలంగుదు వాశుశుక్షణీ. 342

క. మారుతసఖ నీకు నమ
స్కారము ధర్మజుఁడు సేయు క్రతుకర్మం బిం
పారఁగ భవదర్థమె కా
యారయఁ దద్విఘ్నకరణ మది యుచితంబే. 343

చ. అని వినుతింప హవ్యవహుఁ
  డప్పుడ మామకుఁ దెల్పి పాండునం
దనునకు రత్నకాంచనవి
  తానము లెంతయుఁ బ్రీతి నిచ్చినం
గొని విజయాఢ్యుఁడై యతఁ డ
  కుంఠితవైభవ మొప్ప లంకకుం
బనిచె దశాననానుజని
  పాలికి నాప్తుల శౌర్యదీప్తులన్. 344

శా. వైవర్ణ్యస్వరహైన్యకార్శ్యనిరతా
వాసంబుఁ దృష్ణాశనా
యావల్లీనికురుంబదోహదము దై
న్యతాప్రసకంపత్రపా
దావాగ్నిస్యదమాతరిశ్వ మురుసం
తాపాదిసృష్టిక్రియా
దేవజ్యేష్ఠము యాచకత్వ మది సి
ద్ధించుఁ లఘుత్వం బిలన్. 248

తే. బ్రతికియుండిన మఱి మృతప్రాయుఁ డగుచు
స్థూలతనుఁ డయ్యుఁ దృణగతిఁ జుల్క నగుచు
సకలజనుల కుపేక్షానిశాంతుఁ డగుచు
యాచకుఁడు సంచరించు ధనార్థి యగుచు. 249

ఉ. వాని సమర్థదృష్టిఁ గని
ద్వారనిరోధన మాచరించి దు
ర్మానమునన్ హసించుచుఁ ది
రస్కరణం బొనరించి మత్తుఁడై
కానియు నియ్యలేనియల
కట్టేఁడిమర్త్యుఁడు వేయిజన్మముల్
దాను దరిద్రుఁడై మెలఁగి
స్థావరజన్మము దాల్చుఁ బిమ్మటన్. 250

సీ. అత్యుగ్రసింహాభ్రమదాత్మబింబాంచిత
ఝురవారిటత్రసింహశాబకంబు
హీరరత్నద్యుతిపూరమిథ్యాజలా
మితపిపాసామిళన్మృగగణంబు
కంజరాగప్రభాపుంజమృషారక్త
పానలోలద్వీపిపరివృఢంబు
గతపర్ణలవలికాతతలతాళీకాహి
ఖాదనవ్యగ్రశిఖావళంబు

తే. నిబిడతాపింఛవనకూటనీలనీర
వాహవార్బిందులోభానవరతవివృత
చంచుసంచయచాతకసముదయంబు
కూటచయబంధురము చిత్రకూటధరము. 306

ఉ. సింధురదానవర్ధితవి
చిత్రమహీజవిహారభిల్లపు
ష్పంధయకైశికాళిముఖ
పంకజసౌరభ మూనఁ గోరి పు
ష్పంధసంచయంబులు నె
సం జనుదెంచి తదీయవాసికా
గంధఫలీవిలాసములు
గాంచి కలంగి తొలంగు నగ్గిరిన్. 307

సీ. అపుడు రాముని యాన నగచరవరు లశో
*కారామమున నున్న యవనిజాతఁ
దోడ్తెర నాతఁ డత్తో యివ్యాలిఁ గనుఁగొని
ప్రీత్యయం బొనరింపఁ బనుప నదియుఁ
సీతాంగనాకృతిచే లంకఁ జొచ్చితి
నే మృత్యుదేవత నిక్క మరయ
నేమహామహానిమాయామహాబ్ధి మునింగి
పారంబుఁ గనలేరు పద్మజాదు
తే. లట్టి రామునిచేఁ బరమాత్ముచేత
ననువమప్రీతి నాకార్య మయ్యె ననుచు
సకలలోకంబులు వినంగఁ జాటిచెప్పి
చనియె మృత్యువు తనరూపు నవదరించి. 251

తే. సకల దైవతనిమతుల నంహరించి
నమరహాతు లైనకాననచరుల మనిచి
యినసుతవిభీషణాదిసమేతుఁ డగుచు
నపుడు రాముఁ డయోధ్యకు నరుగఁ దలఁచి. 252

క. నిజసీతానంగతుఁ డై
యజరులు వినుతింపఁ బుష్పకారూఢుం డై
ప్రజవగతి నరిగెఁ బ్లవగ
ధ్వజినీసమువయుగు సమ్మదంబున దేవా. 253

* కాకారమమున—పా. ప్ర.

సీదుశక్తి యెఱుఁగ నేరము నావుడు
ధూతపాతకుఁ డవధూత పలికె. 312

క. ఏరీతి నాకుఁ *గల్గె న
య్యారె పిశాచత్వమోచనాధికశక్తుల్
సారససంభవు నెడియు
మీరలు §పార్థింపుఁ డన నమేయప్రీతిన్. 313

సీ. వారలు గ్రిమ్మఱి వనజగర్భునిఁగూర్చి
తపముసేయుంగఁ బద్మజుఁడు మెచ్చి
యెయ్యది కోర్కి మీ కెఱిఁగింపుఁ డన దేవ
మాసుతుల్ మీకృపామహిమవలన
శాపవిముక్తులై రాపిశాచత్వ ♦మో
చనశక్తి (యా)పాదసంభవునకు
నేగతిఁ గల్గెనో యెఱుఁగింపు మని వేఁడి
రంత నన్నలువ యిట్లనుచుఁ బల్కె
దొల్లి సన్మార్గనిరతుండు ధూతకలుషుఁ
డొక్కవిప్రుండు విజితేంద్రియుఁడు గలండు
సత్యసంధుం డతండు నిచ్చలును నియమ
పరత శ్రీభగవద్గీత పఠనసేయు. 314

---

* కల్గినయారెం బిశాచత్వమోచనాధిక శక్తిం—వ్రా. ప్రి.

§ ప్రార్థింపఁ దగు—వ్రా. ప్రి.

♦ మోచనక్రియ పాదసంభవునకు—వ్రా. ప్రి.

# ముఖ్యపాఠభేదములు

| పుట. | పంక్తి. | పాఠభేదము. |
| --- | --- | --- |
| 482 | 11 | సీ. శునియందు (ప్రతులన్నిట నిట్లే) |
| 577 | 3 | భక్త్యయశస్కరాయ |
| 674 | 7, 8 | పూజితులగుదు, బోలుతురెచట |
| 691 | 2 | గాంచిరప్పుడస్వప్న |
| 697 | 10 | ధవళకరవిభాసద్వ్రజ |
| 799 | 17 | చాయన్ డాయమి |
| 800 | 13 | డించి యూరక |
| 801 | 1 | బ్రహ్మాస్త్రబాధచేఁ బఱచుకాకాసురుఁ |
| 806 | 13 | డించుటకుఁ బుట్టె |
| 821 | 10 | యమర్ఘతామ్ర |
| 848 | 4, 5 | రక్తాంతప, ద్మలసత్ |
| 852 | 20 | సుధ వార్ష |
| 858 | 12 | మౌన మెడలు |
| 862 | 4 | నిరగా వరవేష |

☞ 866 వ పుట 300 పద్యమునుం దీక్రిందిపద్య మున్నది.

తే. గీ. బాల్యకౌమారయౌవనప్రాయవార్ధ
కముల నెందైన రామనామము జపింప
వలయు నియమంబుతో సుఖవాంఛ మాని
మానవుఁడు సర్వకామముల్ దానఁ జెందు.